
# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 305 | పేజీలు 16 | వెల 4/- | ఆదివారం 19 అక్టోబర్ 2025




# ఉద్యోగులకు దీపావళి ధమాకా



- ఉద్యోగ సంఘాలతో చర్చల అనంతరం డీఏ పెంపు
- నవంబరు 1 నుంచి అమలయ్యేలా కొత్త డీఏ చెల్లింపులు
- పోలీసులకు ఒక సరెండర్ లీవ్ చెల్లింపు.. 2 విడతల్లో అమలు
- 60 రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యకు పరిష్కారం.. రంగంలోకి సబ్ కమిటీ
- పీఆర్సీ నాకు వదిలేయండి.. ఉద్యోగులకు సీఎం హామీ
- రాష్ట్రాభివృద్ధి యజ్ఞానికి ఉద్యోగులే భాగస్వాములు: చంద్రబాబు
- రూ. 15,921 కోట్ల బకాయిలు క్లియర్
- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, చైల్డ్‌కేర్ లీవ్‌పై సడలింపులు
- ఉద్యోగ సంఘాల భవనాలకు ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ
- గుంతల నుంచి అభివృద్ధి పథంలో రాష్ట్రం
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు అందించారు సీఎం చంద్రబాబు నాయుడు. ఉద్యోగ సంఘాలతో సమాలోచించిన అనంతరం, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ డీఏ పెంపు, సరెండర్ లీవ్ చెల్లింపులు, హెల్త్ కార్డు సమస్యల పరిష్కారం, ప్రమోషన్లు, పీఆర్సీ హామీ వంటి అనేక కీలక అంశాలను ప్రకటించారు. "ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి మూడో రథచక్రంలా కాదు.. ప్రధాన చక్రంలా పనిచేస్తున్నారు. వారిని గౌరవించడం మా ప్రభుత్వ ధర్మం" అంటూ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలనలో ఉద్యోగులు ఎదుర్కొన్న అన్యాయాలను సరిదిద్దే దిశగా ప్రామాణిక చర్యలు తీసుకుంటున్నామని, సంక్షేమానికి ఇది ఆరంభం మాత్రమేనని వెల్లడించారు. ఈ ప్రకటనలతో ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం, ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది.

# ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం



- ప్రపంచ వేదికపై ఏపీ ప్రతిష్ట పెంపు
- నేటి నుంచి 24 వరకూ
- తెలుగు డయాస్పోరాతో లోకేష్ ఐక్యత
- విశ్వవిద్యాలయాల సందర్శనలో ఆధునిక విద్యాప్రవృత్తులు
- సీఐఐ సమ్మిట్ రోడ్ షో.. పెట్టుబడుల నూతన గేట్‌వే



# అమీన్ పీర్ దర్గా ఉర్సుకు సీఎం ఆహ్వానం

- నవంబర్ 5 నుంచి 10 జాతీయ స్థాయి ఉత్సవాలు
- ఉత్సవాలకు సీఎం సహకారం ఆదేశాలు
- పీఠాధిపతి, మేనేజర్ నేతృత్వంలో వినతిపత్రం సమర్పణ

**అమరావతి, అక్టోబర్ 18(ఎల్లో సింగం):**

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులకు దీపావళి ధమాకా

- ఉద్యోగ సంఘాలతో చర్చల అనంతరం డీఏ పెంపు
- నవంబరు 1 నుంచి అమలయ్యేలా కొత్త డీఏ చెల్లింపులు
- పోలీసులకు ఒక సరెండర్ లీవ్ చెల్లింపు.. 2 విడతల్లో అమలు
- హెల్త్ కార్డుల సమస్యకు 60 రోజుల్లో పరిష్కారం.. సబ్ కమిటీ రంగంలోకి
- పీఆర్సీ నాకు వదిలేయండి.. ఉద్యోగులకు సీఎం హామీ
- రాష్ట్రాభివృద్ధి యజ్ఞానికి ఉద్యోగులే భాగస్వాములు: చంద్రబాబు
- రూ. 15,921 కోట్ల బకాయిలు క్లియర్ చేశాం
- ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, చైల్డ్‌కేర్ లీవ్‌పై సడలింపులు
- ఉద్యోగ సంఘాల భవనాలకు ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ
- గుంతల నుంచి అభివృద్ధి పథంలో రాష్ట్రం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, అక్టోబరు 18(ఎల్లో సింగం):**

దీపావళి పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1 నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు, మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160 కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇన్స్టాల్ మెంట్ క్లియర్ చేస్తాం. 2 విడతల్లో ఈ చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. 1 సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా కొన్ని నామన్ క్లేచర్లను రీ డెజిగ్నేట్ చేస్తాం". అని స్పష్టం చేశారు.

**గత పాలనలో ఉద్యోగులూ బాధితులే**

గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులు కూడా బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు. ఉద్యోగుల బాధలు నాకు అర్థం అయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1 తేదీనే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాం. రూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్ లోడ్ చేశాం. రూ.9,371కోట్ల పాత స్కీమ్‌లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. ఉద్యోగులకు మరింత సంక్షేమం అందివ్వాలన్న మనసు కూటమి ప్రభుత్వానికి ఉంది. మా ప్రభుత్వం ఉద్యోగులతో కలిసి పని చేస్తుంది. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉండాలనే ప్రభుత్వ ప్రయత్నం. ఇందులో ఉద్యోగులు కూడా భాగస్వాములే. గుంతలు పడిన రోడ్లు ఇతర రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతల మయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు పూడ్చి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. రాష్ట్రానికి ప్రధాన రథచక్రాలు ఉద్యోగులే. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ ఈ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నాం"అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే**

గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగ కూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్థిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధి స్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తాం

- పేర్ని నానికి మతి చెడి అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నాడు
- ఇండెంట్ ప్రకారమే మద్యం కేటాయిస్తారని పేర్ని నాని తెలుసుకోవాలి
- డిజిటల్ పేమెంట్లు పూర్తిగా నిలిపేసిందెవరో ప్రజల్ని కనుక్కుందాం రా
- మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం కేసును పారదర్శకంగా విచారిస్తున్నాం
- తప్పు చేసినోళ్లు, తప్పుడు ప్రచారం చేసినోళ్లకూ బుద్ధి చెప్పి తీరుతామన్న మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి, అక్టోబర్ 18(ఎల్లో సింగం):**

మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో ఘటనలపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరిపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గుంటూరులోని ల్యాబ్‌కు పంపించామన్నారు. ల్యాబ్ రిపోర్టుల ప్రకారం.. మద్యం కల్తీ నిజమేనని, అయితే గతంలో ఉన్నట్లుగా ప్రమాదకరమైన రసాయనాలు ఏవీ నిర్ధారణ కాలేదన్నారు. నివేదికలు బయటకు రాకముందే.. వైసీపీ నేతలు, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

వైసీపీ నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన రావు స్పష్టం చేశాడు. జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో మద్యం కల్తీ చేసినట్లు తెలిపాడు. అదే సమయంలో జనార్ధన్ రావు తన ఇంటికొచ్చినట్లు జోగి రమేష్ కురీడా అంగీకరించాడు. కల్తీ మద్యం కేసులో వైసీపీ నేతల పాత్ర, ప్రభుత్వంపై చేసిన కుట్ర బయటపడుతుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రలు చేస్తున్నారు.




హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని పేర్ని నాని చెప్పడం హాస్యాస్పదం. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థ 2014–19 మధ్యనే తీసుకొచ్చాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019–24 మధ్య మొత్తం వ్యవస్థను నాశనం చేశారు. గత ఐదేళ్లు కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయికి చేరిందంటే.. తన కల్తీ మద్యం అమ్మకాల కోసం ఏకంగా టార్గెట్లు పెట్టి మరీ ప్రభుత్వ షాపులకు కల్తీ మద్యాన్ని తరలించారు. అలాంటి వారు కూటమిపై నిందలేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదు. రాష్ట్రంలో రూ.99 మద్యం బ్రాండ్లు ఆపేశామని చెప్పడానికి పేర్నినానికి బుద్ధి ఉందా. రాష్ట్రంలో 20శాతానికి పైగా అమ్మకాలు ఆ బ్రాండ్లే జరుగుతున్నాయనే విషయం తెలుసుకోవాలి. మద్యం షాపు నిర్వాహకులు పెట్టిన ఇండెంట్ ప్రకారమే సరఫరా జరుగుతుంది తప్ప.. గత ప్రభుత్వంలో ఉన్నట్లుగా బలవంతంగా కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన రుద్దే పరిస్థితి ఉండదనే విషయం పేర్ని తెలుసుకోవాలన్నారు. గత ఐదేళ్లు ఏపీలోని కల్తీ మద్యం తాగలేక పొరుగు రాష్ట్రాల నుండి మద్యాన్ని తీసుకొచ్చారు. ఫలితంగా రాష్ట్రంలో ఏపీలో మద్యం ఆదాయం పోయింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం సరిహద్దు జిల్లాల్లో 40–60 శాతం అమ్మకాలు పెరిగాయి. సరిహద్దుల్లో ఒక్క బాటిల్ కూడా ఏపీకి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇన్ని వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తున్నా.. పచ్చి అబద్ధాలు చెప్పడానికి జగన్ రెడ్డి అండ్ కో సిగ్గుపడాలి. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రజల్ని భయంభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు.

తప్పులు చేసి... ఆ తప్పిదాలను ప్రజల నెత్తిన రుద్దాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో మద్యం కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము. అందుకే ఏపీ సురక్షా యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ స్కాన్ చేస్తూ.. కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షిస్తున్నాం. కల్తీపై మాట్లాడే ఏ వైసీపీ నాయకుడైనా.. చెక్ చేసుకోండి. యాప్ ఓపెన్ చేసిన రోజు నుండి లక్షలాది మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. కానీ ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం. మీలా కల్తీని ప్రోత్సహించబోం. మద్యం కల్తీ కేసులోని నేరస్తులందరిపైనా చర్యలుంటాయి. మద్యం కేసు వెనుక వైసీపీ నేతల భారీ కుట్ర క్రమంగా బయటపడుతోంది. కల్తీ మద్యం కేసులో ఉన్న పాత్రధారులు సూత్రదారులందరికీ బుద్ధి చెప్పి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు.

# ఆస్ట్రేలియాలో లోకేష్‌కు ప్రవాసాంధ్రుల ఘన స్వాగతం

- ❑ ప్రపంచ వేదికపై ఏపీ ప్రతిష్ట పెంపు
- ❑ నేటి నుంచి 24 వరకూ పర్యటన
- ❑ ఆస్ట్రేలియా నుండి ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద అవకాశాలు
- ❑ సిడ్నీలో ప్రవాసాంధ్రుల ఘన స్వాగతం
- ❑ తెలుగు డయాస్పోరాతో లోకేష్ ఐక్యత
- ❑ విశ్వవిద్యాలయాల సందర్శనలో ఆధునిక విద్యాప్రవృత్తులు
- ❑ సీఐఐ సమ్మిట్ రోడ్ షో.. పెట్టుబడుల నూతన గేట్‌వే



**అమరావతి, అక్టోబర్ 18(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నేటి నుండి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో అధికారిక పర్యటన ప్రారంభించారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్ ఫిలిప్ గ్రీన్ పంపిన ఆహ్వానానికి స్పందించి ఈ ముఖ్యమైన పర్యటనను చేపట్టారు.

19వ తేదీన సిడ్నీ విమానాశ్రయంలోకి చేరిన నారా లోకేష్ కు అక్కడి తెలుగుదేశం ఆస్ట్రేలియా బృందం, ప్రెసిడెంట్ విజయ్, వైస్ ప్రెసిడెంట్ సతీష్ నేతృత్వంలో భారీగా తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. బ్రిస్బేన్, క్యాన్బెర్రా, అడిలైడ్, మెల్బోర్న్, న్యూజిలాండ్, న్యూకాసిల్ నుండి వచ్చిన ఎన్ఆర్ఐలు కూడా ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొని లోకేష్‌కు ప్రేమతో ఆహ్వానం తెలిపారు. మంత్రి లోకేష్ అందరినీ అప్యాయంగా పలకరించి, ఫోటోలను దిగడం ద్వారా ప్రజలతో స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.

సిడ్నీ నగరంలో "లోకేష్ స్వాగతం" పేరుతో టవర్ ఫ్లెక్సీలు వెలిగించడం ద్వారా తెలుగు కమ్యూనిటీ ఆయనకు ఉన్న గౌరవం, ఆదరాభిమానాలు మరింత మెరుగుపడాయి. ఈ రోజు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో కూడా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

పర్యటనలో భాగంగా లోకేష్ ఆస్ట్రేలియాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలను సందర్శించి ఆధునిక విద్యా, సాంకేతికత, ఇన్నోవేషన్ రంగాల్లో అధ్యయనం చేస్తారు. ముఖ్యంగా యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, మెల్బోర్న్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలతో సమన్వయం సాధించి, వాటి అనుభవాలను ఏపీ విద్యావ్యవస్థకు అనుసంధానించేందుకు ముందడుగు వేస్తున్నారు.

అలాగే, న్యూసౌత్ వేల్స్, బ్రిస్బేన్, మెల్బోర్న్‌లో నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని ఆర్థికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణపై చర్చలు జరుపుతున్నారు. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ విజయవంతం చేయడానికి విశాఖపట్నంలో రోడ్‌షోలతో సహకరిస్తున్నారు.

అక్టోబర్ 23న మెల్బోర్న్ యూనివర్సిటీలో జరగబోయే ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని, రాష్ట్ర విద్యారంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. అనంతరం విక్టోరియా క్రికెట్ గ్రౌండ్ సందర్శనతో ఆంధ్రప్రదేశ్‌లోని ఆధునిక క్రీడా మౌలిక సదుపాయాల ప్రణాళికలకు అవగాహన పొందుతారు.

ఈ పర్యటన ద్వారా మంత్రి లోకేష్ ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ విజన్ ఇవ్వడంతో పాటు యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించడం, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం వంటి లక్ష్యాలను సాధించేందుకు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి మేటి దారి చూపే ఒక విశిష్టమైన క్షణంగా నిలిచింది.





















# ప్రతి కుటుంబంలో ఆనంద వెలుగులు నెలకొనాలి

## రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

నందలూరు,అక్టోబర్ 18:-(ఎల్లో సింగం ప్రతినిధి) ప్రజలు ఆనందంగా దీపావళిని జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో దీపావళి వెలుగులు వెలగాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. నందలూరు లో దీపావళి టపాసుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి సమయంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ఆనందంగా పండుగ జరుపుకోవాలని, అలాగే టపాసులు పేల్చే సమయంలో పిల్లలను జాగ్రత్తగా తల్లిదండ్రులు చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ దీపావళి జీవితాలలో అంధకారాన్ని పోగొట్టుకొని వెలుగుల్లో జీవించేలా ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్, మదన మోహనపురం సర్పంచ్ యానాది, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గంధం గంగాధర్, గంట గోపి, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, వెంకటసుబ్బయ్య నందలూరు నీటి సంఘం ప్రెసిడెంట్, ఎస్సీ సెల్ నాయకులు జ్యోతి శివ, నీలిపల్లి రెడ్డయ్య, నందలూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గంగాధర్, తేజల ఆనంద్, రెడ్డి శేఖర్, రమేష్, నారపు శెట్టి శివ, రాజా, మహబూబ్ బాషా, గణేష్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూ:6,85,000 విలువగల ఎర్రచందనం పట్టివేత - 5 మంది అరెస్ట్





నందలూరు, (ఎల్లో సింగం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా ఎస్పీ మరియు ఏఎస్పి సూచనలు మేరకు రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ బీవీ రమణ మరియు నందలూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు అన్నమయ్య జిల్లా ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి 17వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయానికి నందలూరు మండలం మదన్మోహన పురం క్రాస్ రోడ్ దగ్గరలో చాపల చిన్నయ్య పొలం కు ఉత్తరం వైపు గల కంపచెట్లల్లో చాపలవారిపల్లి గ్రామస్తుడు ఏ1 ఆవుల రవికుమార్ వయస్సు 37 సంవత్సరాలు, ఏ2 పుత్తప్పి పెంచలయ్య వయసు 43 సంవత్సరాలు, ఏ3 బండారు సందీప్ వయసు 33 సంవత్సరాలు, ఏ4 కనపర్తి వంశీకృష్ణ వయసు 23 సంవత్సరాలు, ఏ5 ఇమ్మిడి నాగరాజు వయసు 36 సంవత్సరాలు,అనే వారిని అదుపులోకి తీసుకొని వారు అక్రమంగా అడవిలోనికి వెళ్లి ఎర్రచందనం దుంగలను నరికి పై స్థలం వద్ద ఉంచిన 20 ఎర్రచందనం దుంగులను తీసుకపోవడానికి ఉండగా. పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసు సిబ్బంది సహాయంతో పట్టుకొని వారి వద్ద నుండి పోలీసు సిబ్బంది సహాయంతో పట్టుకొని వారి వద్ద నుండి 20 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.వాటి బరువు సుమారు 512.9 కేజీలుగా వాటి విలువ సుమారు 6,85,000ఉంటుందని తెలియజేశారు.ఈ కేసుకు సంబంధించి ఇంకా కొంతమంది ముద్దాయిలు పరారీలో ఉన్నారని తెలిపారు. నందలూరు పోలీసు వారు 17వ తేదీన నందలూరు పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 133/2025 యు/ఎస్ 303(2),46,61(2) ఆర్/డబ్ల్యు 3(5) బి ఎన్ ఎస్ యాక్ట్ 2023 మరియు సెక్షన్ 20 (1)(డి)(ఐ)(ఏ) ఆర్/డబ్ల్యు 20(1)సి(%ii)(iii)(iv)(x%),36(ఏ ) ఆర్/డబ్ల్యు 32ఏ ఫారెస్ట్ అమెండ్మెంట్ యాక్ట్ 2016 కింద కేసు నమోదు చేయడం జరిగిందని,18వ తేదీన పై వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం ఆర్ఎస్ కోర్టు తిరుపతి వారికి పంపడం జరిగినది అని తెలియజేశారు,ఈ కేసులో ప్రతిభ కనబరిచిన రాజంపేట రూరల్ సిఐ బి.వి,రమణ నందులూరు ఎస్సై వి,మల్లికార్జునరెడ్డి పోలీసు సిబ్బందిని మరియు అన్నమయ్య జిల్లా ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బందిని అన్నమయ్య జిల్లా ఎస్పీ అభినందించడం జరిగినది.

# పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

### పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున

## మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతిఎల్లో సింగం

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ జేపీ నడ్డాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా మాట్లాడారు.

**జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...**

కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

**కొత్త 5 కళాశాలలకు తొలిసారిగా..**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి.

మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.

**పాత కళాశాలల్లో...**

గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్ -4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి.

**తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు**

తిరుపతి స్విమ్స్ కు మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్ NTR నగర్ (న్యూ రాజరాజేశ్వరీ పేట)నందు ఆంజనేయస్వామి గుడి రోడ్డు మరియు అంతర్గత రోడ్లను BT రోడ్లుగా వేస్తున్న సందర్భంగా శరవేగంగా జరుగుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించి ,స్థానిక సమస్యలను తెలుసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు .

# పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలి

విజయవాడ, ఎల్లో సింగం

మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు మా హక్కు

## -న్యాయం కోసం ఎం.ఆర్.పి.ఎస్ పోరాటం

**-సుప్రీంకోర్టులో అడ్డంకులు తొలగించాలి**
**-పార్లమెంట్‌లో చట్టం అవసరం : ఎమ్మార్పియస్ డిమాండ్**
**-పార్టీలన్నీ స్పష్టత చూపాలి.. సామాజిక న్యాయమే లక్ష్యం**
**-ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

ఆత్మకూర్ (ఎం) మండలంఎల్లో సింగం
బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ తో బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్ లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అఖిలపక్ష సంఘాలతో కలసి ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు బంద్ లో ఎమ్మార్పియస్ భాగ స్వామ్యం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ %దీజ%లకు 42% రిజర్వేషన్ల సాధనకై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతునిస్తుందని బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో %వీ౹ాూా% కార్యకర్తలు ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారని గౌరవ సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలి అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డి గారిని ఈ విషయంలో అభినందిస్తున్నామన్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను కల్పిస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఆ విషయం కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులోనే ఉంది. బీసీల స్థితిగతులపై పరిపూర్ణ అంశాలతో రిజర్వేషన్లు కేటాయించిన ప్రాధాన్యతను వివరించే 15000 పేజీలతో కూడిన ఫైల్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకందించింది.కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా గౌరవ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బీజేపీ పెద్దలు చొరవ చూపాలి. బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది. బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు. కావున బీజేపీ రాష్ట్ర పెద్దలు గౌరవ సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి. సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ 42% %దీజ% ల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి.50% అనే రిజర్వేషన్ల నిబంధన తొలగిపోతే SC, ST, BC లకు జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల పెంపు జరుగుతుంది. సామాజిక న్యాయం దక్కుతుందనిSC





రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనలో బీసీలందించిన సహకారం, భాగస్వామ్యం మేము మర్చిపోలేము, కావున 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటంలో MRPS భాగస్వామ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోబీసీ జేఏసీ నాయకులు అఖిలపక్ష సంఘాలతో పాటుఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,గట్టు విజయ్ మాదిగ, దుప్పల్లి సుధాకర్ మాదిగ, బద్దుల వెంకటేష్ మాదిగ,ఉప్పలయ్య మాదిగ, బద్దుల లక్ష్మణ్ మాదిగ, సురేష్ మాదిగ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేస్తారా...? చావు చూస్తారా...?

**-పార్వతీపురం పట్టణంలో బంగారం తాకట్టు వివాదం పై వ్యక్తి కుటుంబంతో కలిసి సూసైడ్ ప్రయత్నం.**
**-వడ్డీ వ్యాపారులు, మధ్యవర్తుల మోసాలతో బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం**
**-పోలీసులు, పట్టణ పెద్దల జోక్యంతో పరిస్థితి అదుపులోకి.**
**-అధిక వడ్డీ, బంగారం మోసాలపై పట్టణ ప్రజల్లో ఆగ్రహం, ఆందోళన**

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపురం జిల్లాకేంద్రం లో చోటుచేసుకున్న ఈ సంఘటన పట్టణాన్ని కుదిపేసింది. బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ. తాకట్టు పెట్టిన బంగారంపై వడ్డీ వ్యాపారులు చేస్తున్న మోసాలు ప్రజల ప్రాణాలను తీసే స్థాయికి చేరుకున్నాయి. వడ్డీ వ్యాపారుల అణచివేతను భరించలేక, కోట విజయ్ కుమార్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి సూసైడ్ చేసుకోవడానికి ప్రయత్నించడం ఉదయం 11 గంటల ప్రాంతంలో కలకలం రేపింది. బాధితుడు శ్రీ స్వామి జ్యువెలర్స్ (ఎస్.ఎస్.జె) వద్దకు చేరుకుని ఒక చేతిలో పెట్రోల్, మరో చేతిలో పురుగుల మందు పట్టుకొని “నా బంగారం ఇచ్చి న్యాయం చేస్తారా? లేక ఇక్కడే చావు చూడాలా?” అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ క్షణంలో అక్కడి ప్రజలు, పోలీసులు, పాత్రికేయులు, పట్టణ పెద్దలు మధ్యప్రవేశం చేసి అతడిని ఆపేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, తాను ఆ జ్యువెలర్స్ వద్ద బంగారం తాకట్టు పెట్టగా, దుకాణ యజమాని మరణించాడు. అనంతరం తన బంగారం తిరిగిఇవ్వమని యజమాని కుటుంబ సభ్యులను పెద్దల ద్వారా పలుమార్లు అడిగినప్పటికీ, ఎలాంటి స్పందన రాలేదని చెప్పాడు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు (ఎఫ్.ఐ.ఆర్. నెం. 135/2025) అయినప్పటికీ, న్యాయం జరగలేదని వాపోయాడు. ఇంకా షాకింగ్ విషయమేమిటంటే, మధ్యవర్తిగా వ్యవహరించిన ఒక పెద్దమనిషి బంగారం యజమాని వద్ద నుండి ఐదు లక్షల రూపాయలు ముడుపుగా తీసుకుని, బాధితునిపై ఒత్తిడి తీసుకువచ్చాడని, తన బంగారం ఇక దక్కదని ముందే సంతకం చేయమని ఒత్తిడి చేశాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాధితుడు షాపులోనే ఉంటూ “నాకు న్యాయం కావాలి” అంటూ పోరాడాడు. చివరికి పట్టణపెద్దలు, పోలీసుల జోక్యంతో పరిస్థితి కొంత నియంత్రణలోకి వచ్చింది. పెద్దల మాటలు నమ్మి సోమవారం వరకు ఎదురుచూస్తానని, ఆ సమయానికి తనకు న్యాయం



జరగకపోతే “చావే మార్గం” అని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. పర్వతీపురం పట్టణంలో ఇటువంటి ఘటనలు కొత్తవి కావని, అధిక వడ్డీ వ్యాపారం, బంగారం తాకట్టు మోసాలు, కాల్మనీ వ్యవహారాలు అనేక మంది ప్రాణాలను బలితీస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఒక బంగారం వ్యాపారి వడ్డీ ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఫిర్యాదుల కోసం పోలీస్ స్టేషన్, కానీ సెటిల్మెంట్లకు మాత్రం ప్రైవేట్ వ్యక్తులు మధ్యవర్తిత్వం చేయడం ఆనవాయితీగా మారింది. ఈ రోజు జరిగిన సంఘటనపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, “ఇలాగే కొనసాగితే రేపు మరికొందరు బాధితులు రోడ్డెక్కి ప్రాణాలు తీసుకునే పరిస్థితి వస్తుంది” అని హెచ్చరిస్తున్నారు. ఈ సంఘటన పర్వతీపురం పట్టణంలో వడ్డీ వ్యాపారుల మోసాలపై మరోసారి చర్చ మొదలైంది. న్యాయం కోసం ప్రాణాలా? లేదా చావులా? అనే ప్రశ్నతో బాధితులు నిస్పృహలో ఉన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా......? జన సంచార ప్రాంతంలో బాణసంచా షాపులు పెట్టొద్దు..

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే ఫ్లై ఓవర్ డౌన్ ఆంజనేయస్వామి కోవెల ఎదురుగా ఉన్నటువంటి ఖాళీ ప్రదేశంలో బాణసంచా విక్రయాలు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని నిత్యం జనంతో రద్దీగా ఉండే ప్రదేశంలో భానసంచవిక్రయ కేంద్రాలు జరుపుకోవడానికి అధికారులు అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో జన సంచార ప్రదేశాల్లో బాణసంచా సామాగ్రి నిల్వ ఉంచడం వలన పలుమార్లు పట్నంలో ప్రాణాలు పోయే పరిస్థితి జరిగిందని సందర్భంగా గుర్తు చేశారు.మరలా అలా జరిగితేనే అధికారులు స్పందిస్తారా అని ప్రశ్నించారు.జన సంచార ప్రదేశాల్లో బాణసంచా విక్రయ షాపులకు అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని ప్రశ్నించారు.బాణసంచా విక్రయ షాపులను జన సంచార ప్రదేశాల్లో పెట్టడం వలన జరగకూడనిది ఏమైనా జరిగితే దీనికి బాధ్యత ఏ అధికారి వహిస్తారని అన్నారు. ప్రస్తుతం బాణసంచా విక్రయ కేంద్రాలు పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీ. కాలేజ్. ప్రజలు నివసిస్తున్న ఇల్లులు కు ఆనుకుని ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజా క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న బాణసంచా విక్రయ కేంద్రాలను పట్టణానికి బయట మార్చాలని ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న డిమాండ్ చేశారు.,

# పంచాయతీ అభివృద్ధిపై వివరాలు అడిగితే దాట వేస్తున్న అధికారులు

**-ప్రోటోకాల్ పాటించని అధికారులు.**
**-ఎన్నికల కోడ్ ఏమైనా ఉన్నదా?**
**-అధికారులను ప్రశ్నించిన కూటమి నాయకులు..**

ఏలూరు జిల్లా ఎల్లో సింగం

వేలేరుపాడు:మండలంలోని రుద్రంకోట గ్రామంలో శనివారం నాడు సర్పంచ్ నాగంపల్లి స్వర్ణలత అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి,స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్ర గ్రామసభను అధికారులు గ్రామస్థుల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ ఉద్దేశ్యం 2025,2026 సంవత్సరానికి గ్రామాభివృద్ధి ప్రణాళిక చేసుకోవడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు.దీనిపై రుద్రంకోట కూటమి నాయకులు అయిన కొవ్వాల క్రాంతి కుమార్ సారే బాబ్జి అమరవరపు వెంకటేశ్వర్లు అధికారులను ప్రశ్నలతో నిలదీయడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏర్పడి 17 నెలల గడుస్తున్న అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు.గ్రామసభ ఉన్నట్లు ఒక్కరోజు ముందే అధికారులు గ్రామస్తులకు తెలియపరచాలి.కానీ అధికారులు అలా ఎవ్వరికి తెలియజేయలేదు.గ్రామసభ కోసం ఏర్పాటు చేసిన ప్లెక్సీ లో ఎక్కడ కూడా ప్రోటోకాల్ ప్రకారం పీఎం, సీఎం,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఫోటో కాని నియోజక వర్గం శాసన సభ్యులు ఫోటోలు కానీ లేకుండా కేవలం గ్రామసభ అని ఒక ప్లెక్సీ పెట్టినారు.ప్రస్తుతం ఏమైనా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదా వారి ఫోటోలు పెట్టకపోవడానికి అని అధికారులను ప్రశ్నించారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు గ్రామ అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు వివరాలు తెలియపరచాలని అధికారులను అడుగగా ఆ విషయాన్ని మరొకసారి గ్రామసభ పెట్టుకుందాం అని దాట వేశారు.గత ఏడాదిలో గ్రామాభివృద్ధి కొరకు కొన్ని తీర్మానాలు చేసినారు.అవి పూర్తి అయ్యాయా?కాలేదా?అని వివరాలు అడిగిన చెప్పలేకపోయారు. ప్రభుత్వం మరి ఏడాదిన్నర గడుస్తున్న అధికారుల పని తిరు ఇంకా మారలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రుద్రంకోట




గ్రామానికి ప్రధాన ఆదాయ ప్రభుత్వం మరి ఏడాదిన్నర గడుస్తున్న అధికారుల పని తిరు ఇంకా మారలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రుద్రంకోట గ్రామానికి ప్రధాన ఆదాయవనరు రుద్రంకోట ,కూనవరం పంచాయతీ మధ్య గోదావరి ఫెర్రీ కలదు.దాని ద్వారా వచ్చే ఆదాయ వివరాలు కూడా తెలపడం లేదు అని పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయం లో పట్టిక రూపంలో అధికారులు ప్రజలకు తెలియపచాలి కానీ అవిధంగా చేయడం లేదు అని గ్రామ సభలో అధికారులను ప్రశ్నించడం జరిగినది.త్వరలోనే దీనిపై జిల్లా స్థాయి అధికారులకు పిర్యాదు చేస్తామని వారు పత్రిక ముఖంగా తెలిపారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయుల డిమాండ్లపై ముఖ్యమంత్రి

## నిర్ణయాలకు ఏపీ ఎన్జీవో సంఘం ధన్యవాదాలు

**- 3.64% డి.ఏ. పెంపు, చైల్డ్ కేర్ లీవ్ 180 రోజులకు పొడిగింపు.**
**-పోలీసులకు సరెండర్ లీవ్ చెల్లింపులు, పాత పెన్షన్ పునరుద్ధరణ చర్యలు.**
**-పిఆర్సిపై సీఎం హామీకి మన్యం జిల్లా ఎన్జీవో నేతలు జి.వి.ఆర్.ఎస్. కిషోర్, రంగాచారి అభినందనలు**

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

నారా చంద్రబాబు నాయుడు చూపించిన ఉదారతకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పార్వతీ పురం మన్యం జిల్లా శాఖ (ఎల్లో సింగం ప్రతినిధి) : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరిం చడంలో ముఖ్యమంత్రి తరపున హృదయపూర్వక ధన్య వాదాలు తెలియజేస్తు న్నామని జిల్లా అధ్యక్షులు జి.వి.ఆర్.ఎస్. కిషోర్, జిల్లా కార్యదర్శి రంగాచారి ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, ఉద్యోగులు, ? ?.?. (%ణూ) 3.64 ??% 1-1-2024 నుంచి అమలులోకి తీసుకురావడం, పోలీసు సిబ్బందికి సరెండర్ లీవ్లను చెల్లించే నిర్ణయం, అలాగే మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ను 180 రోజుల వరకు పొడిగించడం వంటి నిర్ణయాలు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకున్న చారిత్రాత్మక చర్యలని పేర్కొన్నారు. అలాగే 2004కు ముందు నియామకం పొందిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. పిఆర్సి (%ా=జ%) విషయంలో కూడా రాబోయే రోజుల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా ప్రకటించడం ఉద్యోగ వర్గాల్లో విశ్వాసం నింపిందని తెలిపారు. ముఖ్యమంత్రి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానికి స్వయంగా హాజరై అన్ని ఉద్యోగ సంఘాల అభిప్రాయాలు విని, గౌరవంగా నిర్ణయాలు: ప్రకటించడం ఒక మంచి సంకేతం అని జిల్లా నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రమణ చేసిన కృషి ప్రశంసనీయం అని పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఉద్యోగుల, ఉపాధ్యాయుల హక్కులను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న సానుకూల వైఖరి ప్రోత్సాహకరం. ముఖ్యమంత్రి ప్రకటనలు ప్రభుత్వ-ఉద్యోగుల మధ్య నమ్మకాన్ని మరింత బలపరిచాయి" అని జి.వి.ఆర్.ఎస్. కిషోర్ అన్నారు. మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను గౌరవంగా పరిష్కరించేందుకు ముందుకు రావడం పట్ల పార్వతీపురం మన్యం జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.



# రవి సీజన్ విత్తనాలు సమయానికి మంజూరు చేయాలి

## రైతు సంఘం డిమాండ్

చిట్వేల్, అక్టోబర్ 18(ఎల్లో సింగం ప్రతినిధి)

అన్నమయ్య జిల్లా వీరవల్లి మండలం నూజివీడు సచివాలయంలో అగ్రికల్చర్ ఏవో తో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా రైతు బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రంగారెడ్డి మాట్లాడుతూ రవి సీజన్ ప్రారంభమైనందున రైతులకు సమయానికి వేరుశనగ, సన్‌ఫ్లవర్ విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెలాఖరులోపల విత్తనాలను సిద్ధం చేసి, రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు.గతంలో జరిగినట్లుగా నకిలీ విత్తనాలు రైతుల చేతికి చేరకుండా, అధికారులు ముందుగానే పరిశీలించి నాణ్యమైన విత్తనాలనే మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సబ్సిడీ పద్ధతిలో మందులను 90 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు లేక పంటలు విఫలమవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. పలు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా మామిడి రైతులకు ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని కోరారు. రైతులు తీసుకున్న క్రాప్ లోన్లను మాఫీ



చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా అధ్యక్షుడు వి. హరినాథ నాయుడు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వవైద్యకళాశాల లో

## వైట్ కోట్ సేర్మని



ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని, విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేసి వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.

# ప్రతి ఒక్కరికి వ్యాయామం, క్రీడా స్ఫూర్తి అవసరం

## ట్రోఫీలు ప్రధానం చేసిన సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

విజయవాడ,ఎల్లో సింగం

పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ సిబ్బందికి నిర్వహించిన లీప్ క్రికెట్ టోర్నమెంట్ 2025 శనివారంతో ముగిసింది. అన్ని జిల్లాల నుండి 16 జట్లు తలపడగా, ఫైనల్సుకు చేరుకున్న శ్రీకాకుళం సన్ రైజర్స్, కృష్ణా రాయల్స్ మధ్య ఈరోజు పోటీ హోరాహోరీగా జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం సన్ రైజర్స్ 20 ఓవర్లకు 211 పరుగులు చేసి ఐదు వికెట్లు కోల్పోయింది. అనంతరం బరిలోకి దిగిన కృష్ణా రాయల్స్ 20 ఓవర్లకు 148 పరుగులు చేసి ఆలౌట్ అయ్యి రన్నర్సుగా నిలిచింది. శ్రీకాకుళం సన్ రైజర్స్ ఛాంపియన్ గా విజయకేతనం ఎగురవేసింది.

# భూపరిపాలనలో మరో ముందడుగు

**- ప్రతి మండలానికి లైసెన్స్డ్ సర్వేయర్లు.**

**-19న ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్సుల పంపిణీ**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి,రాష్ట్రంలో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే గ్రామ పాలనాధికారులు ( జీపీవో)ను అందుబాటులోకి తీసుకురాగా తాజాగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందేలా ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈనెల 19వ తేదీన శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ పొందిన లైసెన్స్డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్ ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపధ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 350 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక వైపు లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకోవడం,మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీచేయడం,ఇంకోవైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునికి పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూశాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్‌కుమార్,సర్వే విభాగం కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావడానికి దరఖాస్తులను. ఆహ్వానించగా పది వేల మంది దరఖాస్తు చేసుకోగా తొలివిడతలో ఏడు వేల మందికి శిక్షణ ఇచ్చామని ఇందులో 3465 మంది అర్హత సాధించారని తెలిపారు భూ విస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమిస్తామని తెలిపారురెండవ విడతలో మరో మూడు వేల మందికి ఆగస్టు 18వ తేదీ నుంచి శిక్షణను ప్రారంభించామని ఈనెల 26వ తేదీన జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారుఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి 40 రోజుల పాటు అప్రంటిస్ శిక్షణ ఉంటుందని వీరి సేవలు కూడా డిసెంబర్ రెండవ వారం నాటికి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు
రెవెన్యూ శాఖకు సర్వే విభాగానికి అవినాభావ సంబంధం ఉంటుందని భూముల కొలతలు, రికార్డులు స్పష్టంగా ఉన్నప్పుడే వివాదాలు తగ్గుతాయని సర్వే వ్యవస్థ బలపడితేనే ప్రజలకు భద్రత, న్యాయం లభిస్తుందన్నారు
గత పది సంవత్సరాలుగా సర్వే విభాగం నిర్లక్ష్యానికి గురైందని,క్షేత్రస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలకు తగిన సేవలు అందలేదని గుర్తుచేశారుప్రతి రెవెన్యూ గ్రామంలో జీపీవోలు,ఇప్పుడు ప్రతి మండలంలో లైసెన్స్డ్ సర్వేయర్లు - ఈ రెండు చర్యలతో ప్రజలకు అవసరమైన భూ సంబంధిత సేవలు అందేలా వ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారుభూమి రికార్డులు స్పష్టంగా ఉండేలా,ప్రజలకు ఇబ్బంది లేకుండా,అవినీతి లేని సేవలు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు

## 42శాతం రిజర్వేషన్ ను అడ్డుకోవడం దుర్మార్గం

### బీసీల రిజర్వేషన్లపై బిజెపి బిఆర్ఎస్ దోబూచులాట

### టీపీసీసీ సభ్యులు జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం.42% బీసీల రిజర్వేషన్ బిల్లుపై బిజెపి టిఆర్ఎస్ దోబూచులాట ఆడుతున్నాయని బిల్లును ఆమోదించకుండా గవర్నర్ కాలయాపన చేస్తుంటే మరోవైపు పట్టించుకోవాల్సిన బిజెపి బాధ్యత లేకుండా సన్నాసుల్లా వ్యవహరిస్తున్నారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ బిసి బంద్ పురస్కరించుకొని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క, వాకిటి శ్రీహరి, విహెచ్ హనుమంత్ రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మంద కృష్ణ మాదిగ, జూజుల శ్రీనివాస్, రాజారాం యాదవ్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, షాట్ చైర్మన్ శివసేన రెడ్డి లతో కలిసి హైదరాబాద్ లో పలు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## పలించిన తుడా చైర్మెన్ కృషి

### తిరుపతి లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన బ్లుస్లాజ్ హొటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు.

తిరుపతి (ఎల్లో సింగం)
తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో జరిగిన ARISEసమ్మిట్ లో పాల్గొని, అక్కడ వివిధ జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈసందర్భంగా BLUSALZZ హొటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులకు తుడా టవర్స్ లో జరుగుతున్న పనులను వివరించి, పెట్టుబడులకు సరైన ప్రదేశం అని తెలియజేశారు.తుడా టవర్స్ ప్రాజెక్ట్ తిరుపతి అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించనుందని, ఆధునిక వసతులతో కూడిన స్మార్ట్ బిల్డింగ్ గా రూపుదిద్దేందుకు పనులను చేపడుతున్నట్టు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.
సానుకూలంగా స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులు శనివారం తిరుపతి కి విచ్చేసి తుడా టవర్స్ ను పరిశీలించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారితోను ఇతర అధికారులతోనూ సమావేశమై చర్చించారు.అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో తమ సంస్థను పెట్టుబడులకు ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి శ్రీకాంత్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,తుడా అధికారులు పాల్గొన్నారు.



## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగం

**- సిఎంపిఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ.**

**-కార్పొరేట్ జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ - సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని, ఇందులో భాగముగా కార్పొరేట్ ఏరియాలో 06.11.2025, ఇల్లందు ఏరియాలో 11.11.2025, కొత్తగూడెం ఏరియాలో 14.11.2025, మణుగూరు ఏరియాలో 19.11.2025 తేదీలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహిస్తామని కావున ఈ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగపరచుకోవాలని జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మరియు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్ కుసుంభ సంయుక్తం గా తెలియజేశారు.



## జీఎస్‌టీ సంస్కరణలతో వాహన రంగానికి ఉత్తేజం

### డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం

విజయవాడ, ఎల్లో సింగం
జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో ప్రయాణికుల రవాణా వాహనాలు, వస్తువుల రవాణా వాహనాలకు 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందని.. దీంతో తక్కువ ధరలకే వాహనాలు లభిస్తున్నాయని, గతంతో పోల్చితే సొమ్ము ఆదా అవుతోందని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన బైక్స్ స్టాల్‌ను డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లపై 12 శాతం జీఎస్‌టీ ఉండగా అది నేడు 5 శాతానికి తగ్గిందన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందే

## రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా ?

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నష్టపోయిన బీసీ సమాజానికి న్యాయం దక్కాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని అలాగే బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి, పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ పరంగా సంపూర్ణంగా మద్దతు ప్రకటించి, బంధు విజయవంతం కోసం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా, ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని నిర్వహించిన నిరసన ధర్నాకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు చిన్ని (సత్యనారాయణ) తూము చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా ? అని ప్రశ్నించారు. జనాభా పెరిగిన దృశ్య దేశం మొత్తం ఒకే విధానాన్ని కొనసాగించి 50% రిజర్వేషన్ల నిబంధనను తొలగించి జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాక్కోవడమేనని మండిపడ్డారు. న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించడం కాదు, న్యాయపరమైన సాంకేతిక అడ్డంకులు తొలిగేలా, సమస్యకు పరిష్కారం చూపేలా పార్లమెంట్లో చట్టం చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రకుల రిజర్వేషన్ల కల్పనప్పుడే 50% రిజర్వేషన్ల నిబంధన దాటిపోయిందని, వాటికి రాని అడ్డంకి బీసీలకు ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేటప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు స్వాగతించాయని, 7% జనాబే ఉన్న జనాభాకు, పేదరికంకి మించి రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50% రిజర్వేషన్లు



రావాలని, ఐనా కూడా ఇప్పుడూ కల్పించే 42% రిజర్వేషన్లకు కూడా అడ్డంకులు కల్పించడం న్యాయం కాదని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ సంఘాలను, పీడిత వర్గాలనంతా ఏకం చేసి 42% రాజకీయ రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, సోసైటీ చైర్మన్ హనుమంత్ రావు, కాంగ్రెస్ నాయకులు గిద్ద పరంజ్యోతి, బాల పాసి, ఏనుగుల కృష్ణార్జున రావ్, కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, మైనారిటీ నాయకులు ఎండి గౌస్ పాషా, ఆఫ్సర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల సత్యనారాయణ రెడ్డి, రామ్మూర్తి, పురుషోత్తం, మహిళా నాయకులు హైమావతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

## (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్.బాధావత్ ఐఆర్ టిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి, వికే కోల్ మైన్ అనుమతులు రానున్న వికే సి.హెచ్.పి లను వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న, ఐఆర్ టిఎస్ పర్యటించిన్నారు. ముందుగా. కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి నందు గల కార్యాలయము నందు ఆర్.సి.హెచ్.పి ప్లాన్ ను తనిఖీ చేసి అనంతరం వాగన్ లోడింగ్ పాయింట్ ను పివికే బంకర్ లోడింగ్ అలాగే జీ -6 కోల్ బాడీ వెహికల్ లను తనిఖీ చేశారు కోయగూడెం నుండి వస్తున్న ఓసి బొగ్గ ను తనిఖీ చేసి జీ -6, జీ-14 మరియు ఇతర గ్రేడ్లను ఎలా గుర్తిస్తున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు వీకేసీఎం వ్యూ పాయింట్ ను తనిఖీ చేశారు అనంతరం వారు వ్యూ పాయింట్ ను తనిఖీ చేశారు అనంతరం వారు నూతనంగా అనుమతులు రానున్న వీకే సి హెచ్ పి లను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల యొక్క వివరాలను వివరించారు.ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు.అలాగే రోజు వారి బొగ్గ ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం శ్రీ. ఎం.షాలేం రాజు ని అడిగి తెలుసుకున్నారు. బొగ్గ యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గను సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గ ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గ నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గ ఉత్పత్తి తీయాలని సూచించారు. రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గ



రవాణా పరిశీలించారు, బొగ్గ యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గను సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జిఎం తో పాటు ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, వీకే సీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, మేనేజర్ పద్మావతి ఖని ఎం వి ఎన్ శ్యాంప్రసాద్, ఇన్చార్జ్ ఆర్. సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదు

## ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి

### గవర్నర్ కు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం స్థాపించిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు ఈ సందర్భంగా హొళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు ముందుగా ఎల్లార్తి శిక్షావలి షాషావలి దర్శించుకుని ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు అనంతరం శనివారం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలుగా, రాష్ట్రంలో 2019-24 మధ్య, వైయస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నామని ఈ కాలేజీలు ప్రజా నిధులతో పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనార్థం, జిల్లాల వారీగా వైద్య విద్య మరియు వైద్య సేవలు అందించేందుకు స్థాపించబడ్డాయి అన్నారు ప్రైవేటీకరణ జరిగితేపేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుందని ఫీజులుభరించలేనంతగా పెరుగుతాయి అన్నారు ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాల్టీ సేవలు దూరమైప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందన్నారులక్ష కోట్లు విలువచేసే ప్రజల ఆస్తుల ప్రైవేటు పరం అవుతున్నాయని.ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు ప్రజా నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం, రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కుపై జరుగుతున్న దాడిగా వై ఎస్ ఆర్ సి పి పార్టీ భావిస్తుందన్నారువైఎస్ఆర్సిపి పార్టీ యొక్క డిమాండ్లను ప్రజల ముందుకు తీసుకొస్తుందని కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదు.అవి పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడవాలిన్నారుప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగించాలన్నారు ప్రతి జిల్లాలో నాణ్యమైన వైద్య విద్య-వైద్య సేవలు అందించాలనే ఉద్దేశానికి భంగం కలగకూడదు.ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం కావాలన్నారుప్రభుత్వం ఈ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, ప్రజా ఆస్తులు ప్రజా దక్కాలని, అందుకు అవసరమైన చర్యలు రాష్ట్రంలో రాజ్యాంగాధినేతగా ప్రజలే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

గ్రామంలోని పౌరుని
పేరు
గ్రామం / పట్టణం
జిల్లాజి
మొబైల్ నంబర్
సంతకం

సంతకాలు చేసి రాజ్యాంగ చేపడుతున్న ప్రైవేటుకలను గవర్నర్కు అందించే విధంగా ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొవాలని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శేషప్ప వైఎస్ఆర్సిపి యువ నాయకుడు దర్గప్ప వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కేగిరి ఈరన్న వంద వాగిలి శేషప్ప లక్ష్మన్న మొహమ్మద్ అమరేష్ మోనేష్ శంభు లింగ రామ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఐటీసీ కర్మాగారంలో దళితుల పట్ల మేనేజర్ల దురుసు ప్రవర్తన

**-దళిత కార్మికుని వద్ద 2 లక్షలు అప్పు తీసుకున్న పి పి 7 మేనేజర్**
**-అడిగినందుకు పి పి 6 , 7 మేనేజర్ల దూకుడు**
**-అప్పు ఇచ్చినందుకు అడిగినందుకు ఉద్యోగం నుంచి తొలగించిన మేనేజర్లు**
**-రాయల నవీన్ ని ఉద్యోగంలోకు వెంటనే తీసుకోవాలి**
**-కులం పేరుతో దూషించిన మేనేజర్ల పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**-దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

బూర్గంపాడు. నియోజకవర్గం బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో ఐటిసి కంపెనీలో వింత సంఘటన చోటుచేసుకుంది. గౌరవప్రదమైన ఉద్యోగాన్ని చేస్తూ సాధారణ కార్మికుల వద్ద పి పి7 మేనేజర్ ఖాదర్ ఖాన్ రెండు లక్షల రూపాయలు అప్పుగా మాయ మాటలు చెబుతూ మభ్యపెట్టి తీసుకున్నారు. రెండు సంవత్సరాలైనా ఇవ్వకపోగా అడుగుతున్నందుకు 10 సంవత్సరములుగా ఐటీసీలో ఉద్యోగం చేస్తున్న కార్మికుడిని అకారణంగా 20 రోజులుగా ఉద్యోగానికి రాకుండా చేసినారు. పిపి 6 మేనేజర్ యశ్వంత్ నాయుడు పరిధిలో కార్మికుడు నవీన్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండు లక్షలు ఇవ్వమని మేనేజర్ ను నిలదీసిన సాధారణ కార్మికుడు రాయల నవీన్. ఇద్దరు మేనేజర్లు ఒకటై దళితుడైన నవీన్ ను కులం పేరుతో దూషిస్తూ చులకనగా మాట్లాడుతూ నిత్యము వేధిస్తున్నారు. దేనితో రాయల నవీన్ మేనేజర్ డబ్బులు కచ్చితంగా కావాలని నిలదీయడంతో 20 రోజులుగా ఉద్యోగానికి రాకుండా చేస్తున్నారుసాధారణ కార్మికుడి పై కక్షగట్టి దళితుని కులం పేరుతో దూషిస్తూ అహంకారంగా ప్రవర్తిస్తున్న మేనేజర్ పై చర్యలు తీసుకోరా.?తీసుకోలేరా...? తనకు మాయ మాటలు చెప్పి రెండు లక్షల రూపాయలు తీసుకొని డబ్బులు అడిగితే 20 రోజులుగా డ్యూటీని ఆఫ్ చేసి తన ప్రతాపాన్ని చూపిన ఐటీసీ మేనేజర్లు. పేద కార్మికుడి పై ప్రతాపం చూపిస్తూ తనకున్న బలాన్ని ప్రయోగం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని కోరుతున్న దళిత కార్మికుడు.కులం పేరుతో దూషించడం తోపాటు తనకున్న అండతో డ్యూటీకి రాకుండా చేసి తన కుటుంబం పై పెను భారం మోపిన వారిపై చర్యలు తీసుకోవాలని, తనను కులం పేరుతో, హీనంగా చూస్తూ దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆశ్రయించిన ఐటీసీ కార్మికుడు.పేదవాడికి ఒక న్యాయం బడా బాబుకి ఒక న్యాయమా....? డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వమంటే తను పనిచేస్తున్న పని నుండి తొలగించటం సమంజసమా...? భార్య నిండు గర్భిణీతో ఆసుపత్రికి వెళ్లాలని అని కోరితే ఆసుపత్రికి తీసుకువెళ్లినందుకు సదరు మేనేజర్ హేళనగా డ్యూటీ కావాలా భార్య కావాల అని ప్రశ్న వేయడం ఎంతవరకు సమంజసం సదరు మేనేజర్ కి మానవత్వం ఉందా...? డబ్బులు అడిగితే పనికి రానివ్వకుండా హుకుం జారి చేయటం కరెక్టేనా..దళిత కార్మికుడికి అందరూ అండగా నిలవాలని ఐ టి సి కార్మికులను హీనంగా చూడటం ఆ మేనేజర్లకి సమంజసమేనా అనే ప్రశ్నలు వినిపిస్తూ ఉన్నాయి..పోలీసుల దృష్టికి ఐటిసి యాజమాన్యం దృష్టికి సదరు కాంట్రాక్ట్ కార్మికుడు తీసుకువెళ్లడం జరిగింది. ఇబ్బందులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి తను చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించేందుకు తనకు న్యాయం చేసే విధం గా అందరూ అండగా నిలవాలి.దళితులపై ప్రతాపం చూపించి తన పైశాచిక ఆనందాన్ని పొందిన మేనేజర్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అతనిపై చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నారు..దళిత కార్మికుడికి ఐటీసీలో మరల ఉద్యోగం ఇవ్వాలని.తను చెల్లించిన డబ్బులు మేనేజర్ గౌరవంగా తన కుటుంబానికి చెల్లించాలనిడిమాండ్ వినిపిస్తుంది.. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో దళిత కార్మికుడు చేసే ఆందోళనకు పూర్తి బాధ్యత సదరు ఐటీసీ మేనేజర్లు అవుతారు.సమస్య పరిష్కరించుకుంటారా ఆందోళన బాట సదరు కార్మికుడు పట్టాల అనేది ఐటిసి అధికారులే తేల్చాల్సి ఉంది.



# కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు జడ్జి జె. శ్రీనివాసరావుకు వినతి పత్రం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బార్ అసోసియేషన్ హాల్లో సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జే. శ్రీనివాస్ రావు కు బార్ అసోసియేషన్ తరపున వివిధ అభ్యర్థనలతో కూడిన వినతిపత్రం సమర్పించబడింది. సమావేశానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని బార్ కార్యవర్గం తరపున చిరు సత్కారం చేశారు.

వినతిపత్రంలో ప్రతిపాదించిన ముఖ్యమైన అంశాలు:

1) ఎస్సీ/ఎస్టి ( ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) కేసుల కొరకు ప్రత్యేక న్యాయస్థానం స్థాపన
2) కుటుంబ న్యాయస్థానం (ఫ్యామిలీ కోర్టు) స్థాపన
3) జువెనైల్ జస్టిస్ బోర్డు/కోర్టు స్థాపన
4)అన్ని కోర్టుల్లో తగిన న్యాయ సిబ్బందిని నియమించడం
5) కొత్త కోర్టు సముదాయం (కోర్టు కాంప్లెక్స్ ) నిర్మాణం ప్రారంభించడం.
6) ఏజెన్సీ కోర్టులకు రెగ్యులర్ జడ్జిని నియమించాలన్న అభ్యర్థన
7) జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ (కన్స్యూమర్ కోర్ట్ ) స్థాపన.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి. వసంత్, అదనపు జిల్లా జడ్జి సరిత, సీనియర్ జడ్జిలు ఎం. రాజేందర్, కే. కిరణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, కె. కవిత, జూనియర్ జడ్జిలు కే. సాయి శ్రీ, బి. రవికుమార్, వి. శివ నాయక్, డి. కీర్తి చంద్రికా రెడ్డి, బి. భవాని, కె. సూరెడ్డి పాల్గొన్నారు.
బార్ అసోసియేషన్ తరపున ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్, కె. చిన్నికృష్ణతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా ముగిసి, న్యాయ వ్యవస్థ అభివృద్ధి దిశగా బార్ అసోసియేషన్ తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



# వేళకు రాని విద్యార్థి బస్సులు

## బస్సులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పాఠశాల,కళాశాల విద్యార్థులు

హోళగుంద ఎల్లో సింగం

చదువుల కోసం విద్యార్థి విద్యార్థినీలు మండల కేంద్రమైన హొళగుంద పాఠశాల కళాశాలకు తదితర గ్రామాల నుండి విద్యార్థులు వస్తున్నారన్నారు అయితే సాయంకాలం తమ తమ గ్రామాలకు వెళ్లేందుకు సమయానికి బస్సు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శనివారం సాయంకాలం హెబ్బటం లింగంపల్లి గ్రామస్తుల విద్యార్థులు శనివారం సాయంకాలం చదువు కోసం వచ్చే విద్యార్థులకు రాకపోకలు చేయటం కోసం ఆర్టిసి బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. దీంతో రాత్రి 7:30 గంటలు దాటినా ఆర్టీసీ బస్సు రాకపోవడంతో విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు ఇందుకు




స్పందించిన వైకాపా యువ నాయకుడు అంబరీష్ ఆర్టీసీ అధికారులు బస్సులను సమయానికి అనుగుణంగా నడపాలని డిమాండ్ చేశారు. అయితే బస్సులు ఎంతకీ రాకపోవడంతో విద్యార్థులు, మరియు విద్యార్థినీలు రాత్రివేళ అవడంతో సమయానికి బస్సులు ఎప్పుడు కూడా రావడం లేదని, గతంలో కూడా ఆర్టీసీ బస్సులు సమయానికి నడపాలని డిమాండ్ చేశామంటూ, అయినా కూడా బస్సుల వేళల్లో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. సమయానికి బస్సులు నడపకపోతే ఆందోళన చేపట్టమని విద్యార్థులు హెచ్చరించారు

# సొంత నిధులతో తమ కాలానికి గ్రావెల్ వేసుకున్న యువకులు...

## అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటం లేదు...



హొళగుంద ఎల్లో సింగం

హొళగుంద మండల పరిధిలోని ఇంగలదహల్ గ్రామంలో స్థానిక బిసి కాలనీ (బృందావనం కాలనీ)లో ప్రధాన రహదారి నుండి తమ కాలనీ లోకి వెళ్లే రహదారి అంత పూర్తిగా దెబ్బతిని వర్షం నీరు అంత రోడ్ల పై ఆగి నడవడానికి కూడా వీలు లేకుండా ఉంది అని అధికారులకు ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన ఎవరు పాటయించుకోలేదు కావున మేమె సొంత నిధులతో గ్రావెల్ వేయించుకున్నామని తెలియజేశారు.గ్రామంలో చాలా కాలనీల్లో ఇలాగే ఉంది అని అధికారులకు చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఇలాంటి వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు యువకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో విద్యా దానం మిన్న

## -పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.

## -జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం :జిల్లా పరిషత్ రుద్రం పూర్ పాఠశాల విద్యార్థుల చదువు కోసం గత పదిహేను సంవత్సరాలుగా ఏదో రూపంలో సహాయసహకారాలు అందించే జమాతే ఇస్లామి హింద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, చుంచుపల్లి మండల విద్యాశాఖాధికారి బాలాజీ.గత సంవత్సరం పదవ తరగతిలో మండల స్థాయి లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మోమెంట్స్ తో పాటు దుస్తులు మరియు నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొక్కలు కూడా నాటడం జరిగింది.ఈ సందర్భంగా సమస్థ సభ్యుడు షేక్ అబ్దుల్ బాసిత్.దివంగత కుమార్తె సాదీయా పేరుతో మనవరాలు మన్నా షహరిష్ చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చదువు విషయంలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తామని అని అన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. చదువు తోనే సమాజం లో గౌరవం లభింస్తుంది అని బాగా చదువుకుని ఉన్నత స్థాయి రావాలి అని తద్వారా పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తెవాలని జమాత్ అధ్యక్షుడు రబ్బానీ కోరారు. ఈ కార్యక్రమంలో బహుమాన గ్రహీతలు సుహన, లక్ష్యా, దీక్షితా,సి పి ఐ రుద్రంపూర్ శాఖ కార్యదర్శి తోటి రాజు, గూడెల్లి యాకయ్య, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు రబ్బానీ, మదార్, షమీం,ఉపాద్యాయులు బాలు, రవి, లక్ష్మీ, వెంకటేశ్వరరావు, రాధ, రజీయ, గణేష్, ఇందిరా, క్రిష్ణ వేణి, నిర్మల, చారీ, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు

# రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ లో స్వచ్ఛత కార్యక్రమం




రాజాం ఎల్లో సింగం

రాజాం ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో శనివారం స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగమైన వన్డే మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ పెద్ద ఎత్తున జరిగింది. డా.బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.డి. వనజ హైదరాబాద్ నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ డైరెక్టరేట్ ప్రతినిధి ఎన్. సంజీవయ్య లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, విద్యార్థిని విద్యార్థులు జూనియర్ కాలేజీల ఎన్ఎస్ఎస్ విభాగాల వాలంటీర్లు స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలేజీలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె. శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ చేగొండి ప్రసాద్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పి. స్వప్న హైందవి, జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు డి. రామారావు, వి. జనార్ధనరావు, రెడ్ క్రాస్ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ లు కుమార్, జిల్లా ప్రతినిధి పెంకి చైతన్యకుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ లు వై. భాస్కరరావు, బి. గోపి, ఆర్. – రామారావు, అధ్యాపకులు డా సిహెచ్ తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ లకు రిజర్వేషన్ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తోంది.

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ : తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బీ.సీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన తెలంగాణ బంద్ లో భాగంగా పాల్వంచలో బంద్ సంపూర్ణంగా జరిగింది.బంద్ కు కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు,కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ప్రజలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో కొత్వాల మాట్లాడుతూ బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి చట్టసభలో ఆమోదించి తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దానిని తుంగలో తొక్కిందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు ఆందోళన చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో బిసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొదుమూరు సత్యనారాయణ,పాల్వంచ కన్వీనర్ రవి,కో కన్వీనర్ వేణుగోపాల్, సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్రావు, ఉప్పు శెట్టి రాహుల్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్వంచ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూకల రంగారావు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ,బాలినేని నాగేశ్వరరావు,మహిపతి రామలింగం,బద్దికిషోర్,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్, బాదర్ల జోషి,కాపర్తి వెంకటాచారి, సాధం రామకృష్ణ,చింతా నాగరాజు, వై.వెంకటేశ్వరరావు, ఎస్.కె చాంద్ పాషా,సందు ప్రభాకర్, డిష్,నాగేశ్వరరావు,కొమర్రాజు విజయ్, గంధం నరసింహారావు,కాపా శ్రీను, ఓల్లపల్లి రాంబాబు,భూక్య గిరిప్రసాద్,ధర్మ సోత్ ఉపేందర్, ఎస్.కె గద్దర్ భాష,భూశెట్టి సాంబయ్య,కటుకూరి శేఖర్,నందిని, లింగం శ్రీను,కలగట్ల నాగిరెడ్డి,అడపు చిన్న వెంకటరామయ్య,మార్గం అంకయ్య, అరిగే గోపి,అజ్మీర జగదీష్,భవాని,ఇజ్జగాని రవి గౌడ్, బండి నాగరాజు,ఎస్కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా దీపావళి వేడుకలు



రాజాంఎల్లో సింగం

రాజాం సన్ స్కూల్లో శనివారం ముందస్తుగా దీపావళి సంబరాలు ఘనంగా జరిపేరు. దీపావళిపండుగ విశిష్టత, ప్రాముఖ్యత, మందుగుండ. సామాన్లు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి ప్రిన్సిపాల్ వై. భారతి విద్యార్థులకు వివరించారు. వివిధ చార్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆనందంగా అందరూ దీపావళి పండుగ జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిథిన్ కవర్లు వద్దు గుడ్డ సంచులే ముద్దు

## మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు



రాజాం, ఎల్లో సింగం

పాలిథిన్ కవర్లు వద్దు – గుడ్డ సంచులే ముద్దు అని రాజాం మున్సిపల్ కమీషనర్ కె. శ్రీనివాసరావు అన్నారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో శనివారం స్థానిక యాతవీధిలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని. ఆయన మాట్లాడుతూ, పాలిథిన్ కవర్ల వాడకం వల్ల చాలా అనర్థాలు వస్తాయన్నారు. పర్యావరణం దెబ్బతింటుందన్నారు. గుడ్డసంచుల వాడకం చాలా మంచిదన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ టిటివి రమణమూర్తి (బుస్కీమాస్టర్), అధ్యక్షులు వాకచర్ల పైడిరాజు, మహంతి సత్యనారాయణ, అబ్బులు, విష్ణుపాత్రుని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించిన ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ( ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ జస్టిస్ జే. శ్రీనివాస్ రావు ను కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై గడ్డం ప్రవీణ్ శాలువాతో సత్కరించి సన్మానించారు. న్యాయమూర్తితో సంబంధాలను కొనసాగిస్తూ జిల్లాలో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు రాఘవయ్య, ఉమా పాల్గొన్నారు.

# దీపావళి లోఎవరు కూడా అనుమతి లేనిదే టపాకాయలు అమ్మకూడదు



హుజూరాబాద్ ఎల్లో సింగం న్యూస్

హుజూరాబాద్ మండలంలోని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వచ్చే దీపావళి సందర్భంగా ఎవరు కూడా అనుమతి లేనిదే టపాకాయలు అమ్మకుడుదని ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ సక్రమమైన అనుమతి ఉన్నవారు మాత్రమే అన్ని నియమాలు పాటిస్తూ టపాకాయలు అమ్మవలసిందిగా వారు కోరారు లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## పాఠశాలల్లో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ను బహిష్కరిస్తున్నాం :- ఫ్యాప్టో



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చినపిలుపు మేరకు పాఠశాలలో 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలల్లో బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జె సి రాజు తెలిపారు.శనివారం సాయంత్రం రామభద్రపు రం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు లు నిరసన తెలియజేశారు.అత్యవసర మైన 6 డిమాండ్లను పీఆర్సీ, ఐ అర్ డీ ఏ లు ,యాప్ ల సమస్య తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు దశలవారిగా పోరాటాలు చేస్తా మన్నారు. మండల నాయకులు బొప్పే రవికుమార్,సుధాకర్ లు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర కార్యక్రమాలు గా ని ఫోటోలు ఆన్ లైన్ లో పంపించడం కుదరుదని అన్నారు.అందుకు సంబం ధించిన గూగుల్ పత్రాలను కూడా పంపించమని ,అలాగే మరుగుదొడ్ల పరిశీలన పత్రాన్ని కూడా పంపించమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఫ్యా ప్టో పిలుపుకు కట్టుబడి ఉండాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కర్రి, శ్రీనివాసరావు, కృష్ణంనా యుడు, లక్ష్మణరావు,వేణు, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు..

## పార్వతీపురం పట్టణం 4వ వార్డ్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపురం నియోజకవర్గం టీడీపీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గారి ఆదేశాల మేరకు పార్వతీపురం మున్సిపాలిటీ 4వ వార్డు లో, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. పార్వతీపురం టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మజ్జి వెంకటేష్, భారత్ భవన్ వీధి, తూర్పు వీధి, బూత్ కమిటీ, వార్డు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## నందిగామ ఏరియా హాస్పిటల్ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

### ఏరియా హాస్పిటల్ చైర్మన్ ఇంచార్జీ సూపరింటెండెంట్





నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
ఆంధ్రప్రదేశ్ను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రభుత్వం తీసుకున్నటువంటి గొప్ప నిర్ణయం అయినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్ ఆర్ వో సురేష్ బాబు ఆర్ డి వో కె.బాలకృష్ణ మునిసిపల్ కమిషనర్ జి లోవరాజు మునిసిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి విచ్చేశారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి సభ్యులతో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు గారు 50 కి పైగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ముఖ్య అతిథులతో పాటు హాస్పిటల్లోని డాక్టర్లు ఇతర సిబ్బంది కూడా మొక్కలు నాటే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని హాస్పిటల్ మొత్తం కూడా పచ్చదనంతో నిండిపోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమముతోపాటు ప్రజలు కాలుష్యం నుంచి ఎలా బయటపడాలి సోలార్ ఎనర్జీని ఎలా ఉపయోగించుకోవాలి పిల్లలు పొల్యూషన్ నుంచి ఎలాంటి రక్షణలో పొందాలి దీపావళి ఫెస్టివల్ కు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని హాస్పటల్ డాక్టర్లందరి ద్వారా ప్రజలకు అనేక కార్యక్రమాల ద్వారా తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు హాస్పిటల్ ఇంచార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ డి వెంకటేశ్వర్ రావు ఆర్ ఎమ్ వో డాక్టర్ లిరమేష్ డా.సీతారావమ్మ డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి సంపత్ డాక్టర్ సింధూర డాక్టర్ మౌనిష్ డా.సంధ్యా ఆయుర్వేద డాక్టర్ కృష్ణమోహన్ హెడ్ నర్సస్ లినిర్మల సూర్యావతి హాస్పిటల్ ఇతర సిబ్బంది తో పాటు హాస్పిటల్లోని రోగులు మరియు ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేయడం జరిగినది

## నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్
మండలం లో కంచల గ్రామం నందు రామిరెడ్డి చిన్న నరసింహారావు కుమారుడి రిసెప్షన్ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామవరం లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాస్తారోకో,ధర్నా.

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె ఫయూమ్ దాదా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర బందు పిలుపులో భాగంగా సిపిఐ అనుబంధ సంఘం ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం పట్టణంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫయుమ్ దాదా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం ధర్నా చేశారు ఈ సందర్భంగా ఫయూమ్ మాట్లాడుతూ బీసీ బిల్లు 42 శాతం అమలుపరచకుండా హైకోర్టులో రీట్ పిటిషన్ దాగాలు చేసిన బి.మాధవరెడ్డి బీసీలపై చూపిన పాశవిక చర్యను ఖండిస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు నిరాకరించడం బాధాకరమని, బీసీ 42 శాతం బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అసెంబ్లీ ,పార్లమెంటులో అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 56% గా ఉన్న బీసీలను 42 శాతం రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడంతో అగ్రవర్ణాలు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఖయ్యూం, జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, రామవరం సిపిఐ బ్రాంచ్ కార్యదర్శి మద్రి గోపికృష్ణ, సిపిఐ , ఏఐవైఎఫ్ నాయకులు జావిద్, రణధీర్, అల్ల కొండ గోపి, జంజర్ల కృష్ణ, కొయ్యడ రవి,శివ, రౌతు సురేష్, విజయ్ కాంత్, వెంకట్ ,చంటి తదితరులు పాల్గొన్నారు

## గుడిమళ్ళ విశాలాక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, పరామర్శ..



నందిగామ: ఎల్లో సింగం రిపోర్టార్
నందిగామ పట్టణం కాకాని నగర్ నందు గుడిమళ్ళ విశాలాక్ష్మి పెద్దకర్మ కార్యక్రమమునకు హాస్పిటల్ కమిటీ చైర్మన్ కూటమి నేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేశారు.

## ఎటువంటి ఎఅనుమతులు లేకుండా తోపుడు బళ్లపై మందుగుండ సామాన్లు విక్రయిస్తే చర్యలు తప్పవు

### రాజాం సిఐ కె. అశోక్ కుమార్

రాజాం ఎల్లో సింగం
ఎటువంటి ఎఅనుమతులు లేకుండా తోపుడు బళ్లపై మందుగుండ సామాన్లు విక్రయిస్తే చర్యలు తప్పవని రాజాం సిఐ కె. అశోక్ కుమార్ హెచ్చరించారు. అలాగే, వీధుల్లో ను, చిన్న చిన్న దుకాణాల వద్ద కూడా మందుగుండు సామగ్రి అమ్మకాలు చేయరాదన్నారు. ఎటువంటి ఎ ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని, అవసరమైన జాగ్రత్తలు ప్రతి ఒక్కరూతీసుకోవాలని ఆయన అన్నారు.

## బాధితులకు ఎల్.ఓ.సి లు అందజేత

విజయవాడ,ఎల్లో సింగం
ఎన్డీఏ కార్యాలయంలో 53 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి ఉదయ భాస్కర్, 49 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బడుగు వెంకన్న, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు.

# రివేరా రికార్డ్ నందు అధికారులతో పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం

## చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య

చీరాలఎల్లో సింగం

రివేరా రికార్డ్ నందు అధికారులతో పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య కార్తిక మాసం సందర్భంగా వాడరేవు రామాపురం బీచ్ లకు  సముద్రం స్నానాలకు వచ్చు యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. సముద్ర స్నానాలకు వచ్చే యాత్రికులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రత్యేకించి అలలు ఎక్కువగా ఉన్నప్పుడు లోపలికి వెళ్లకుండా చూడాలని, గది ఈతకాలను మెరైన్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అసంఘట





కార్యక్రమాలు జరగకుండా పటిస్తా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల కాలంలో సముద్ర స్నానాలకు వచ్చిన పర్యాటకులు సముద్రపు అలల తీవ్రత తెలియ లోతైన ప్రాంతాలకు స్నానానికి వెళ్లి ప్రమాదానికి గురైన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. స్నానాలు చేస్తున్న వారిని నిత్యం గమనించాలని చెప్పారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసు, మెరైన్, గజీత గాళ్ల అందుబాటులో ఉండాలని అన్నారు.

ఈ సమావేశంలో చీరాల ఆర్డిఓ గారు, డి.ఎస్.పి గారు, చీరాల మున్సిపల్ చైర్మన్ గారు , అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికి మరో అడుగు: కోనయపాలెం గ్రామంలో

## రైతు నేస్తం, క్రాప్ లోన్స్ పంపిణీ





చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టార్

మండలంలో కోనయపాలెం గ్రామంలో శనివారం నాడు రైతులకు మద్దతుగా రైతు నేస్తం మరియు క్రాప్ లోన్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే  తంగిరాల సౌమ్య కోనయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, కూటమి నేతలు మరియు రైతులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలపై చర్చించి రైతు నేస్తంకుండా ఆరుగురు రైతులకు మరియు క్రాఫ్ట్ లోన్స్ కింద నలుగురు రైతులకు మొత్తం 60 లక్షల రూపాయల చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా కోనయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి గేదలు మరియు గొర్రెల 60 యూనిట్లకు గాను 3 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఆమె ప్రకటించారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ రైతులకు ఉపాధి అవకాశాలు పెరిగి, పశు పోషణ రంగం మరింత బలపడనుంది.ఈ నిధుల మంజూరుకు సహకరించిన ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం వారి కి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య  హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి గ్రామ రైతు కుటుంబం ఆర్థికంగా బలపడేలా చర్యలు కొనసాగుతాయి,"పతి గ్రామ రైతు కుటుంబం ఆర్థికంగా బలపడేలా చర్యలు కొనసాగుతాయి, అని ఆమె పేర్కొన్నారు.గ్రామస్థులు, రైతులు ఈ కార్యక్రమాన్ని హర్షంగా స్వీకరించి, తమ అభినందనలు తెలియజేశారు. రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సంస్కృతాంధ్ర పండితులు జన్నాభట్ల ఇక లేరు

## -రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

గుంటూరు, ఎల్లో సింగం



సంస్కృతాంధ్ర పండితులు, రంగస్థల నటులు జన్నాభట్ల లక్ష్మీనారాయణ (65) శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందారు. ఈయనకు సతీమణి, ముగ్గురు కుమారులు వున్నారు. ఒక వియ్యంకుడు శ్రీనివాస్ నకరికల్లులో 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో కొనసాగుతున్నారు. కాగా, జన్నాభట్ల ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి వస్తుండగా, నరసరావుపేట సమీపంలో సాయంత్రం 5 గంటలకు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స కోసం పలు ఆసుపత్రులకు తీసుకెళ్లినా, ఫలితం లేకపోయింది. రాత్రి 9 గంటల సమయంలో ఆయన కనుమూశారు. స్వస్థలం నూజెండ్లలో శనివారం అంత్యక్రియలు జరిగాయి.ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో తామిద్దరం కలిసి భాషాప్రవీణ ఐదేళ్ల కోర్సు పూర్తిచేశామని చెబుతూ, ఆ కళాశాల విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ఆయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తపరిచారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.నరసరావుపేటలోని వివిధ విద్యాసంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా సంస్కృతాంధ్ర పండితులుగా పనిచేసిన జన్నాభట్ల, పౌరోహిత్యంలో క్షణం తీరికలేకుండా కాలం గడుపుతున్నారు. కొంతకాలం ఆయన నాగార్జున విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగానూ పని చేశారు. రంగస్థల నటునిగా వివిధ పాత్రలకు జీవం పోయటం ద్వారా గొప్ప నటునిగా పేరొందారు. పట్టణ కళాకారుల సంఘంలో వివిధ పదవుల్లో అనేకానేక మంది పేద కళాకారులకు ఆయన పింఛన్లు మంజూరు చేయించారంటూ నిమ్మరాజు నివాళులర్పించారు.

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

## చిట్వేల్ మండలంలో క్లస్టర్ సమావేశం

చిట్వేల్, అక్టోబర్ 18 (ఎల్లో సింగం ప్రతినిధి):

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం మధ్యాహ్నం రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తుండగా, చిట్వేల్ మండలంలో జరిగిన సమావేశం ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులను పరిచయం చేశారు.ఈశ్వరయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని, ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని, చిట్వేల్ మండలంలో విద్యార్థుల సంఖ్య పెరిగితే ఉపాధ్యాయుల సంఖ్య కూడా పెరుగుతుందని తెలిపారు.కాంప్లెక్స్ దుర్గరాజు మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యార్థులకు శుభ్రమైన మధ్యాహ్న భోజనం అందేలా చూడాలన్నారు.రిసోర్స్ పర్సన్ కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సి మరియు డి గ్రేడ్ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.కె.కె. వడ్డీ పల్లె ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, వరుసగా మూడు రోజులకంటే ఎక్కువగా పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి పిల్లలను తరగతులకు రప్పించే





చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలలకు రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాల పంపిణీ జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సోఫియా, సతీష్, శ్రీనివాసులు, వెంకటరమణ, లక్ష్మీదేవి, రమాదేవి, కళావతి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి మతాబుల షాపుల స్థలాన్ని

## పరిశీలించిన ఆర్డీవో....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి  సమీపం లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఖాళీ స్థలంలో ఏర్పాటు చే యనున్న దీపావళి మతాబుల షాపుల స్థలాన్ని ఆర్డీవో జె.వి.వి రామ్మోహనరా వు శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి లో 5 షాపుల కోసం దరఖాస్తులు వచ్చా యన్నారు. స్థలాన్ని పరిశీలించి లైసెన్స్ ఇస్తామని ఆర్టీవో రామ్మోహనరావు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి షాపులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. లైసెన్స్ షా పుల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వ్యాపారులకు  వివరించారు..

# కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

## చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య






**చీరాల ఎల్లో సింగం**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. పురపాలక సంఘం, జి.యస్.డబ్ల్యు.ఎస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో స్థానిక యన్.ఆర్.అండ్ పి.యమ్. బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతినెల స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెత్తాచెదారం తొలగింపు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెత్తాచెదారం తొలగింపు, ప్లాస్టిక్ పేపర్లను తొలగించడం తదితర రకరకాల పరిశుభ్రత పనులు చేపట్టి స్వచ్ఛ ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మనం పని చేస్తున్న ప్రదేశాలు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ వడివడిగా అడుగులు వేసి రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్య పలువురు, కౌన్సిలర్లు, అధికారులు కూటమి నాయకులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# అంబారుపేట శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థాన చైర్మన్

## ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,





**నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్**

మండలం లో అంబారుపేటలోని శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో శనివారం నాడు నిర్వహించిన దేవస్థాన చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాజీ ముఖ్యమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కొత్త చైర్మన్ మంచాల మాధవ్ ని సౌమ్యవారు శాలువాతో సత్కరించి, పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ం "సత్తెమ్మ తల్లి అమ్మవారు అనగానే ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అత్యంత నమ్మకమైన దైవమని. నేషనల్ హైవేపై ఈ దేవస్థానం ొలువై ఉండటంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు, వాహనదారులు సైతం అమ్మవారిని దర్శించుకుని తమ కార్యక్రమాలను విజయవంతంగా ప్రారంభించే శుభప్రారంభంగా భావిస్తారు" అని అన్నారు. దేవస్థానం అభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, భక్తుల సేవకు మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తంగిరాల సౌమ్య హామీ ఇచ్చారు. సత్తెమ్మ తల్లి అమ్మవారి కృపతో ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ మండల సభ్యులు,మున్సిపల్ చైర్ పర్సన్,డీసీ చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, వివిధ హోదాల చైర్మన్లు, వివిధ హోదాల కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవస్థాన కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది

**-42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు**

**-కొత్తగూడెం బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో పాల్గొని బంద్ కు మద్దతు తెలిపిన.**

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

కొత్తగూడెం : దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని బీఆర్ఎస్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునే అంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారంలోకి రావాలనే కుటిల బుద్ధితో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. 50 శాతం మించకుండా రిజర్వేషన్లను కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ, తమ ఇష్టానుసారంగా బీసీలను మరో మారు మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా చట్టబద్ధత లేకుండా తీర్మానాలు చేసి హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తే కోర్టు అడ్డుకోకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగ పరిధిలో ఉంటుందని, ఆ మేరకు నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా చట్టాన్ని రూపొందించారని, రిజర్వేషన్లు చెల్లవనే విషయం ప్రభుత్వానికి తెలిసి కూడా రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని ఆవేదన వ్యక్తిత్వం చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ .అందరూ శాకాహారులే.. రొయ్యల మూట ఎలా మాయం : వనమా రాఘవ చట్ట సభల్లో తీర్మానంకు ఒకే చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఆ పార్టీల ప్రజా ప్రతినిధులు ఈ బందులో పాల్గొనడం చూస్తుంటే అందరూ శాకాహారులే రొయ్యల మూట ఎలా మాయమనే తీరులో ఉండటం కొంత విస్మయానికి గురిచేస్తుందన్నా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, జేఏసీ చైర్మన్ కొదమూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, నవత, హుస్సేన్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), హైమద్, అచ్చ నరేందర్, కరాటే శీను, గటుమళ్ళ కనకరాజు, పూర్ణ ,తుంపిరి ప్రసాద్, వినోదు, వడ్డరి రాజు, మహేష్, పొగాకు వెంకటేశ్వర్లు, భార్గవ్, జగేదేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# రవాణా వాహనాల ఎగ్జిబిషన్‌లో

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

పట్టణం గాంధీ సెంటర్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రవాణా వాహనాల ఎగ్జిబిషన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు ప్రజలకు రవాణా భద్రతపై అవగాహన కల్పించడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలు, తక్కువ ఇంధన వినియోగ వాహనాలు భవిష్యత్తుకు శు భసూచకమని, పర్యావరణ పరిరక్షణకు ఇవి మేలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపుదలతో పాటు శుభ్రమైన రవాణా వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ట్రాక్టర్లు,ట్రాఫిక్ భద్రత పరికరాలు, నూతన సాంకేతిక వాహనాలను ఆమె పరిశీలించి రవాణా శాఖ అధికారుల కృషిని ప్రశంసించారు. ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా



పాటించి, ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు,సిటీఓ, కూటమి నేతలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో మొక్క నాటిన

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఎల్లో సింగం

నందిగామ పట్టణం పాత బైపాస్ రోడ్ నంది విగ్రహం వద్ద శనివారం నాడు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, అధికారులు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా మొక్కను నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం మన అందరి బాధ్యత. పచ్చదనం పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని అందించగలుగుతాం" అని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. నంది విగ్రహం ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె స్థానిక ప్రజానీకంతో మాట్లాడి, ప్రతి ఇంటి ఎదుట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్, కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం

నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు శనివారం నాడు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ ఎగ్జిబిషన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పర్యావరణ హితమైన విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం సమయానుకూలమైన చర్య అని, సూర్యశక్తి ఆధారిత పరికరాలు భవిష్యత్తు తరాలకు శుభ్రమైన శక్తిని అందించడమే కాకుండా కుటుంబాల ఖర్చులను కూడా గణనీయంగా తగ్గిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పునర్వినియోగ విద్యుత్ ప్రాజెక్టులు, సోలార్ ప్యానెల్ సబ్సిడీలు వంటి పథకాల ద్వారా ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందాలని ఆమె సూచించారు. సోలార్ ప్యానెల్స్, హోమ్ ఇన్వర్టర్స్, ఎనర్జీ సేవింగ్ లైట్స్, స్మార్ట్ మీటర్స్ వంటి పరికరాల ప్రదర్శనను ఆమె పరిశీలించి విద్యుత్ శాఖ అధికారుల కృషిని అభినందించారు. నందిగామ పట్టణ ప్రజలు ఇలాంటి




కార్యక్రమాలకు స్పందించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు,ప్రజాప్రతినిధులు, సిటీఓ,అధికారులు, వ్యాపారవేత్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అతుకులు వేయండి... బ్రతుకులను కాపాడండి!

### -చిట్వేల్ పట్టణం ప్రధాన రహదారిలో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న గుంతలు

చిట్వేల్, అక్టోబర్ 18 (ఎల్లో సింగం ప్రతినిధి)

చిట్వేల్ మండలం లో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో పట్టణంలోని ప్రధాన రహదారులు మళ్లీ గుంతల బారిన పడ్డాయి. గత సంవత్సరం పూడ్చిన గోతులు తిరిగి తెరుచుకుని వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ప్రత్యేకంగా వై.ఎస్.ఆర్ సర్కిల్ వద్ద, కొత్త బస్టాండు సమీపంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వద్ద, ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద ఇలా పలు ప్రదేశాల్లో రహదారి దెబ్బతింది. గతంలో అనేక సార్లు వార్తా పత్రికల్లో ప్రచురితమైనప్పటికీ, తాత్కాలిక పూడికతోనే పని ముగిసింది. ఇప్పటికే వై.ఎస్.ఆర్ సర్కిల్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఈ గుంతల్లో జారి ప్రమాదానికి గురైనట్లు సమాచారం. అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదాలు మరింత పెరగకముందే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ప్రధాన రహదారిలో



ఏర్పడిన గోతులకు అతుకులు వేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని చిట్వేల్ ప్రజలు కోరుతున్నారు.

## బాలికల ప్రాధాన్యతపై అవగాహన

## ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు





చిట్వేలు, అక్టోబర్ 18 (ఎల్లో సింగం ప్రతినిధి)

అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చిట్వేలు మండలంలోని వివిధ పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కేజీబీవీ స్కూల్, వెంకటరాజుపల్లి హైస్కూల్‌లలో బాలికల ప్రాముఖ్యత, జెండర్ ఈక్వాలిటీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో విద్యార్థులలో ప్రతిభను వెలికితీసేందుకు వివిధ పోటీలను నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సివిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ, సురేఖ రాణి అధ్యక్షత వహించగా, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం దుర్గారాజు, ఎస్. రవి, తులసి మరియు అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు. బాలికల సమాన హక్కులు, విద్యలో వారి ప్రాధాన్యతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు అందించారు.







కుప్పం ఎల్లో సింగం

కుప్పం మండలం టి సదమూరు పంచాయతీ, సింగార పురం గ్రామంలో దాదాపు 35 కుటుంబాలు మన ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు Sirఆశీస్సులతో ప్రభుత్వ విప్ Dr. కంచర్ల శ్రీకాంత్ sir గారి ,Apsrtc Vice చైర్మన P.S. మునిరత్నం sir,PMK UDA Chairman డాక్టర్ సురేష్ సార్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఎం. రాజగోపాల్ గారి ఆధ్వర్యంలో జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మాజీ MPP P.C. సాంబ శివం , రాష్ట్ర apiic డైరెక్టర్ G.ప్రేమ్ కుమార్ KADA కమిటీ మెంబర్ ఎస్ రామచంద్ర గారు, కో క్లస్టర్ ఇంచార్జ్ విభూషణ్ ,యూనిట్ ఇన్‌ఛార్జ్ హెచ్ మోహన్ కుమార్,సింగపూర్ రవి గారు, పంచాయితీ పార్టీ అధ్యక్షులు చంద్ర ,బూత్ ఇంచార్జ్ ఆర్ముఘం,ప్రకాష్,పంచాయతీ కమిటీ సభ్యులు, బాబు, సంపత్, యువరాజ్, అశోక్, మహేంద్రన్,కుప్పం, మరియు గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖపట్నంకు గూగుల్ ను తీసుకువచ్చి నవ్యంధ్రాప్రదేశ్ ముఖచిత్రాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారు.రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ, దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగిందిని, ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని, గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని, అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని, హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని, రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.


# ఘనంగా రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిభ అవార్డులు





**చిట్వేల్, (ఎల్లో సింగం ప్రతినిధి)**
రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారంప్రతిభావంతులైనవిద్యార్థులకు‘ ప్రతిభ అవార్డులు’ ప్రదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.యం. భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు సివిల్ జూనియర్ జడ్జి శ్రీ పి.జె.తేజ సాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డా. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ“విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అవార్డులు పొందడం ఎంతో ఆనందకరం. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా విజయం సాధించాలని” తెలిపారు.ముఖ్య అతిథి జడ్జి పి.జె. తేజ సాయి మాట్లాడుతూ “ప్రస్తుత కాలంలో కొంతమంది యువత ఫ్యాషన్ మోజులో పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగావకాశాలు పొందవచ్చు” క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగావకాశాలు పొందవచ్చు” అని సూచించారు.ఈ సందర్భంగా దాత శ్రీ పాములపాటి సుబ్బారాయుడు తమ అన్నగారి జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో ఉన్న వారికి ?5,000, ద్వితీయ స్థానంలో ఉన్న వారికి ?2,000, మహిళల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులకు ?3,000 చొప్పున బహుమతులు ఇచ్చారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. భాస్కర్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు యం. సుబ్బారెడ్డి పేరుతో “బెస్ట్ స్టూడెంట్ అవార్డు”ను కూడా ప్రధానించారు.కార్యక్రమం అనంతరం స్వర్ణాంధ్ర%-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జడ్జి శ్రీ తేజ సాయి గారి చేతుల మీదుగా కళాశాల ఆవరణలో చెట్టు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వెంకట రామరాజు, సీనియర్ న్యాయవాదులు శ్రీ శంకరయ్య, శ్రీ గజపతివర్మ, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. రమేష్, ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ శ్రీ జి. దయానందం, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ డా. కె. రమేష్, యన్.యస్.ఎస్ కో ఆర్డినేటర్ శ్రీ దాసరి మోషే, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వికుర్తి వీర వెంకటేశ్వరరావు,యశస్వి దంపతుల సత్యనారాయణ స్వామివ్రత పూజలో పాల్గొన్న వికుర్తి శ్రీనివాస్



**మచిలీపట్నం:ఎల్లోసింగం న్యూస్**
వికుర్తి వీర వెంకటేశ్వరరావు, యశస్వి ని దంపతులు చేసిన సత్యనారాయణ స్వామి వ్రత పూజలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు వికుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.
వికుర్తి జ్వాలా నరసింహారావు, పుణ్యవతమ్మ దంపతుల కుమారుడు వీర వెంకటేశ్వరరావు అలాగే మొవ్వ మండలంలోని పెదపూడి గ్రామ వాస్తవ్యులు కోట గిరిబాబు, ఆశాజ్యోతి దంపతుల కుమార్తె యశస్విని లకు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 16వ తేదీ గురువారం రాత్రి వివాహం జరిగింది.కాగా బందరు మండలంలో గల పెదయాదర గ్రామంలోని జ్వాలా నరసింహారావు స్వగృహంలో శనివారం ఉదయం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజను నూతన దంపతులు వీర వెంకటేశ్వరరావు, యశస్విని లు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొన్న వికుర్తి శ్రీనివాస్, నవ వధువు, వరుడులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వికుర్తి రాంబాబు, న్యాయవాది వికుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, రేపల్లె ఈశ్వరరావు,బొప్పన రమణ లతో పాటు జ్వాలా నరసింహారావు, కోట గిరిబాబు లకు చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# కుప్పం నియోజకవర్గంలో సహజ వ్యవసాయ విస్తరణకు కన్వర్జెన్స్ సమావేశం



**కుప్పంఎల్లోసింగం**
కుప్పం నియోజకవర్గంలో సహజ వ్యవసాయాన్ని మరింత విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (%ఝాజచీఖీ%) ఆధ్వర్యంలో ఏఎంసీ మార్కెట్ యార్డులో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు శ్రీ పి.ఎస్. మునీరత్నం గారు, పీఎంకే ఉడా చైర్మన్ శ్రీ సురేష్ గారు, అలాగే ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ Gm రాజు డైరెక్టర్లు, వ్యవసాయ, ఉద్యాన, పట్టు మరియు చేనేత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ు సహజ వ్యవసాయం రైతుల ఆరోగ్యాన్ని, భూమి సారాన్ని కాపాడుతుందని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి ఆదాయాన్ని పెంచుతుందని తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో సహజ వ్యవసాయానికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వము కృషి చేస్తుందని వారు అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు రైతులకు సహజ వ్యవసాయ పద్ధతులు, పంట మార్పిడి విధానాలు, మరియు వనరుల సమర్ధ వినియోగంపై అవగాహన కల్పించారు.

# స్వచ్ఛమైన గాలితోనే ఆరోగ్య జీవితం స్వర్ణంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం

## డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ





వాయల్పాడు.
స్వచ్ఛమైన గాలితోనే ఆరోగ్యమైన జీవితం సాధన స్వర్ణంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తో సాధ్యం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు.
శుభ్రమైన గాలి వల్ల గాలిలోని కాలుష్యం నిర్మూలన చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర లక్ష్యం. మూడవ శనివారం చింతపర్తి పీ. హెచ్. సి. పరిధిలోని మురెవండ్ల పల్లి గ్రామం లో స్వర్ణంధ్ర స్వచ్ఛాంధ్ర మరియు 104 సేవలలో ప్రజలను భాగస్వామ్యం చేసి గాలి కాలుష్యం వల్ల మానవాలికి కలిగే అనారోగ్య పరిస్థితులు పై అవగాహనా సదస్సు సచివాలయ కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు శుభ్రమైన గాలి యొక్క
ప్రధాన లక్ష్యాలు:
- గాలి నాణ్యతపై ప్రజల్లో అవగాహన పెంపు.
- ప్రజల భాగస్వామ్యంతో గాలి కాలుష్యాన్ని తగ్గించడం.
- పర్యావరణ ఆరోగ్యం మెరుగుపరచడం.
- ఇందుకు మనం చేయాల్సిన పనులు ఏమనగా..
- సార్వజనిక రవాణా వినియోగం పెంపు.
- ప్రతీ వారంలో ఒక రోజు వాహనరహిత దినం.
- సైక్లింగ్, నడకల ప్రోత్సాహం.
- చెట్ల నాటకం, సంరక్షణ.
- సోలార్, బయోగ్యాస్ వంటి పునరుత్పాదక శక్తి వినియోగం.
- పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే పద్ధతుల అమలు.
- పంట అవశేషాల దహనం నివారణ.
- అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహణ వంటివి చేయాలన్నారు.

వీటి అంచనా ఫలితాలు:
- గాలి కాలుష్యం తగ్గి ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది.
- ఊపిరితిత్తుల వ్యాధులు తగ్గుతాయి.
- చెట్ల పెంపుతో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుంది.
- ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలి అలవాటు అవుతుంది.

మానవాలికి సందేశం:
గాలి మన జీవనాధారం. వాహనాలు, పరిశ్రమల వల్ల గాలి నాణ్యత తగ్గుతోంది. కాబట్టి మనందరం కలిసి పనిచేయాలి. "స్వచ్ఛ గాలి %-% ఆరోగ్య ఆంధ్ర"లిలి అనే ధ్యేయంతో, ప్రతి కుటుంబం చెట్టు నాటాలి, ప్రతి పౌరుడు వాహన వాడకాన్ని తగ్గించాలి, ప్రతి విద్యార్థి ఒక వృక్షాన్ని సంరక్షించాలి అన్నారు.
మన చర్యలతోనే గాలి శుభ్రంగా, భవిష్యత్తు ఆరోగ్యంగా ఉంటుంది.
వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటు వ్యాధులు ఐన మలేరియా, డెంగీ, టైఫాయిడ్, అతిసార, వైరల్ జ్వరాలు, కామెర్లు వంటివి ప్రభల కుండా త్రాగు నీటిని కాచి చల్లార్చి త్రాగాలని, మరుగుదొడ్లు ఉపయోగం చేసుకోవాలని, చేతులు శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి, ఇల్ల పరిసరాల లో నీటి నిల్వలు లేకుండ చూసుకోవడం వల్ల దోమలు పెరగడం జరగదని అన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ప్రజల చే చేయించి,నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, సి. హెచ్. ఓ/ఎమ్. ఎల్. హెచ్. పీ. పుష్పావతి, ఏ. ఎన్. ఎమ్. అనసూయ, డిజిటల్ కార్యదర్శి కిరణ్, వెల్ఫేర్ కార్యదర్శి ప్రేమ్ సాయి, మహిళా పోలీస్ సుజాత, ఆశాకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## భూమి కబ్జాపై సిపిఐ ఆగ్రహం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



**చిట్వేలి, అక్టోబర్ 18: (ఎల్లో సింగం ప్రతినిధి)**
చిట్వేల్ మండలం గట్టుమీద పల్లె గ్రామం పక్కనే ఉన్న తిమ్మయపాలెం సర్వే నెంబర్ 2లోని ప్రభుత్వ భూమిని కొందరు భూ కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాయకులు రెవెన్యూ అధికారులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు చిట్వేలి మండల తహసిల్దార్ మేడం సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల నాయకుడు తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ "సర్వే నెంబర్ 2లో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒకే వ్యక్తి రాజకీయ అండతో కబ్జా చేసి, లక్షల రూపాయలకు అమ్ముకుంటూ తిరుగుతున్నాడు. దీనిపై రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు" అని ఆరోపించారు.తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ "భూ కబ్జాదారుల చేతుల్లోకి విలువైన ప్రభుత్వ భూములు వెళ్తున్నాయి. రెవెన్యూ అధికారుల్లో కొందరు భూ బకాసురులకు తోడ్పడుతూ ముడుపులు తీసుకుంటున్నారన్నది విచారకరం. తహసిల్దార్ గారు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.అలాగే, గత రెండు సంవత్సరాలుగా ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, ఎటువంటి స్పందన రాలేదని సిపిఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పటికైనా రెవెన్యూ శాఖ మేల్కొని భూమిని స్వాధీనం చేసుకోవాలి. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు ప్రారంభిస్తాం. ఎర్రజెండాలు చేతపట్టి కబ్జా చేసిన భూమిని నిరుపేదలకు పంచుతాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు చెంచయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలు వనరులు సమీకరణలో ప్రగతి సాధించాలి



**చిట్వేలి అక్టోబర్ 18 ( ఎల్లో సంఘం ప్రతినిధి)**
గ్రామ పంచాయతీలు సొంత ఆదాయ వనరులు సమీకరణాలు ప్రగతిని సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని చిట్వేలి ఎంపీడీవో శ్రీనివాసులు కోరారు చిట్వేలు మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం రెండవ రోజు పంచాయతీల లో సొంత ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సొంత ఆదాయ సమీకరణలో పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు ముఖ్య పాత్ర పోషించాలని అన్నారు

## సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన

### ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" లో భాగంగా "



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం లో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు సమగ్ర ఆరోగ్య ప్రచార రథం" ద్వారా నిర్వహించారు. నాయుడుపేట మండలం లోని " తుమ్మూరు, తిమ్మాజికండ్రిగ గ్రామాలలో మరియు మరియు నాయుడుపేట లోని రైల్వేస్టేషన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలియజేయడం జరిగింది. కార్యక్రమాలన్నింటిలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్. సాయి లక్ష్మి , టి. శ్రావణి, పి.ఇ లు మరియు 350 మంది ప్రజలు పాల్గొన్నారు.

## దీపావళి మతాబుల షాపుల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో....

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
బొబ్బిలి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపం లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఖాళీ స్థలంలో ఏర్పాటు చే యనున్న దీపావళి మతాబుల షాపుల స్థలాన్ని ఆర్డీవో జె.వి.వి రామ్మోహనరా వు శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి లో 5 షాపుల కోసం దరఖాస్తులు వచ్చా యన్నారు. స్థలాన్ని పరిశీలించి లైసెన్స్ ఇస్తామని ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి షాపులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. లైసెన్స్ షా పుల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వ్యాపారులకు వివరించారు..
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం శ్రీను పాల్గొన్నారు....

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in